నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

బండ్లగూడ: కిస్మత్‌పూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్లలో ఆదివారం విద్యుత్ సరఫరా అంతరాయం ఉన్నట్లు ఏఈ సి.హెచ్. శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కిస్మత్‌పూర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 గంటల నుంచి 1.30 వరకు కిస్మత్‌పూర్ గ్రామం, రాఘవేంద్ర కాలనీ, శివసాయికాలనీ, బాబమ్మ కాలనీ, మైత్రి కాలనీ, వివేక్‌నగర్ కాలనీ, మారుతీ కాలనీ, శ్రీకృష్ణ బస్తీ, ఎస్సీ కాలనీ విల్లా గ్రీన్, ఆధ్యా విల్లాస్, వన్ విల్లాస్, గృహశిల్పి, గిరిధారి అపార్ట్‌మెంట్, హనుమాన్ దేవాలయం, రాక్‌చర్చి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు శ్రీసాయి నగర్ కాలనీ, గవర్నమెంట్ స్కూల్, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఆర్ట్స్ కాలనీ, ఎస్ఆర్ఐ టైన్‌షిప్, వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓంనగర్ కాలనీ, ఎస్ఎం ఎన్‌క్లేవ్, సిఎల్ విల్లాస్, రాక్‌చర్చి, కీర్తి విల్లాస్ తదితర ప్రాంతాలల్లో కోత ఉంటుందన్నారు.

హిమాయత్‌సాగర్ సబ్‌స్టేషన్ పరిధిలో...

పరిధిలోని పెద్దమంగళారం, మిలట్రీ-2, సాయిరామ్‌నగర్, మాధవి నగర్, ఇబ్రహీంబాగ్ ఫీడర్ల పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు హీంకాలనీ, సన్‌సిటీ మెయిన్ రోడ్డు, సివైఆర్ కన్వెన్షన్, ఓల్డ్ భాగ్యనగర్ కాలనీ, కపిలానగర్, కేంద్రీయ విహార్, ఎస్సీ బస్తీ, హైదర్షాకోట్ గ్రామం, సాయిరామ్‌నగర్, బృందావన్ కాలనీ, సన్‌సిటీ, పిఅండ్‌టి కాలనీ ఏ,బీ,సీ,డీ స్పెషల్ బ్లాక్స్, మాపెల్ టౌన్, విశ్వాస్ టౌన్, హైదర్ ఎన్‌క్లేవ్, సాయిరామ్ ఎన్‌క్లేవ్, సాయిహర్ష కాలనీ, సౌభాగ్యనగర్ కాలనీ తదితర ప్రాంతాలలో కోత ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

మణికొండ: ఇబ్రహింబాగ్ విద్యుత్ సబ్‌స్టేషన్, మిలట్రీ ఫీడర్ పరిధిలోని నెక్నాంపూర్ గ్రామం, ఈవీవీ కాలనీ, వన్‌మోర్ నగర్, ఫ్లోటిల్లా, రాందేవ్‌గూడ ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఉస్మాన్ సాగర్ ఫీడర్ పరిధిలోని వెసెల్లా మెడాస్, తారామతి భారాదరి, వాసవి కళాశాల, ఇబ్రహింబాగ్ గ్రామం, వైఎస్సార్ కాలనీ, 60 గజాల కాలనీ, సెక్రటేరియట్ కాలనీలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 2గంటల వరకు, వాసవి ఫీడర్ పరిధిలో కోహినూర్ ఎన్‌క్లేవ్, పాషకాలనీ, అలిజాపూర్, ఎస్ఆర్ఐ ఎన్‌క్లేవ్, ఖిజ్రాకాలనీ, కేజీఎన్ జిరాక్స్, వెంకటేశ్వర కాలనీ, పాయనీర్ ఎస్టేట్, కృష్ణారెడ్డి వెంచర్‌లలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈలు సందీప్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌లు తెలిపారు. విద్యుత్ తీగలకు సమీపంలోని చెట్ల కొమ్మలను తొలగిస్తున్నామని వారు పేర్కొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి: రోడ్లపై ఉన్న చెట్లు కొమ్మలు విద్యుత్ తీగలకు ఆనుకొని ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే క్రమంలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శివరాంపల్లి, గగన్ పహాడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం శివరాంపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని సాయిబాబనగర్, ఆరాంఘర్, మార్కండేయనగర్, సోలిటైర్ స్కూల్ ఏరియాలలో ఉదయం 10 గంటల నుండి 12 గటంల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. గగన్ పహాడ్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గగన్ పహాడ్ విలేజ్, గగన్ పహాడ్ ఇండస్ట్రియల్ ఏరియా, సాతరాయి విలేజ్, డ్రీమ్ ఎవెన్యూ, డ్రీమ్ మోనార్క్, పాశంబండ, సాతరాయి, మీనాక్షిపేపర్ మిల్, డైమండ్ వేబ్రిడ్జి, జల్‌పల్లి ఇండస్ట్రియల్, గోల్డ్ డ్రాప్ లోహియాలేన్, ఓల్డ్ కర్నూల్ రోడ్, పుకట్‌నగర్, బుద్వేల్ రైల్వేస్టేషన్ ప్రాంతాలలో ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించగలరని కోరారు.

కుక్కలకు ఉచిత వ్యాక్సినేషన్ డ్రైవ్

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలోని అన్ని రకాల కుక్కలకు ఆదివారం ఉచితంగా వ్యాక్సినేషన్ వేసే డ్రైవ్‌ను నిర్వహిస్తున్నామని జంతు ప్రేమికుడు నవీన్‌కుమార్ తెలిపారు. బ్లూ క్రాస్‌ఆఫ్ హైదరాబాద్, మణికొండ మున్సిపాలిటీలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం అలకాపూర్ టౌన్‌షిప్ రోడ్డు నెంబర్ 1లోని కాళోజీరావు పార్కులో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఉంటుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పెంపుడు, వీధి కుక్కలన్నింటికీ వ్యాక్సిన్‌లు వేస్తున్నామన్నారు.

చెస్ టోర్నమెంట్‌లో సత్తా చాటిన శివంశిక



శివంశికను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్, తదితరులు

అత్తాపూర్: ఇటీవల జరిగిన చెస్ ఓపెన్ టోర్నమెంట్ 2024లో బెంగుళూర్ ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్స్ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో ఉత్తమ ర్యాంకును సాధించి ముందుకు దూసుకెళుతున్న శివంశిక మరెన్నో జాతీయ క్రీడల్లో పాల్గొని విజయాన్ని సొంతం చేసుకొని తెలంగాణ కీర్తిని దేశ ఎల్లలు చాటాలని అత్తాపూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత, పాఠశాల ఫిజికల్ ఎడ్యూకేషన్ మాస్టర్ గోపి అన్నారు. చిన్నతనం నుంచి చదువుతో పాటు చెస్ రంగంపై శివంశిక ముందుకు దూసుకెళ్లడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ఈ అమ్మాయికి చేయూత అందిస్తే విశ్వనాథ్ ఆనంద్, కోనేరు హంపి, గీతిక వలే ఉన్నత స్థానాల్లో నిలుస్తుందన్నారు. శివంశికను పాఠశాల ప్రిన్సిపాల్, పీటీ, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

సామాజిక అవగాహన అవసరం

సాక్షి సిటీబ్యూరో: విద్యార్థి దశలోనే సామాజిక అవగాహన అవసరం అని యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సిఇఓ రేఖా శ్రీనివాసన్ అన్నారు. గత 4 నెలలుగా ఐఎంటి హైదరాబాద్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న స్వచ్ఛంద యూత్ స్కాలర్ లెర్నింగ్ ప్రోగ్రాం శనివారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలలో అనుభవం సాధిస్తే అది వారి భవిష్యత్ నిర్ణయాలను ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఐఎంటి హైదరాబాద్‌కు చెందిన విద్యార్థులు ప్రతి ఆదివారం 6-14 సంవత్సరాల మధ్య వయస్సు బాలలకు ఐఎంటి హైదరాబాద్ క్యాంపస్‌లో నిర్వహిస్తున్న ఈ బోధనా కార్యక్రమం ద్వారా ఘన్మియాగూడ, శంకరపురం, చెర్లగూడ గ్రామాలకు చెందిన చిన్నారులు ప్రయోజనం పొందారని తెలిపారు. తమ పరిసర గ్రామాల నుంచి వచ్చిన గ్రామీణ పిల్లలకు విద్యాపరమైన సహాయాన్ని అందించడానికి గాను ఈ ప్రోగ్రామ్ ఎలా రూపొందించామో వివరించారు. చదవడం, రాయడం, గణితం కంప్యూటర్‌లో బేసిక్ నైపుణ్యాలను మెరుగుపరచడం ఈ కార్యక్రమ లక్ష్యమని, గౌరవ అతిథిగా విచ్చేసిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. రాంచందర్ రావు విద్యార్థి వాలంటీర్ల కృషిని అభినందించారు. ఐఎమ్‌టి హైదరాబాద్ డీన్ డాక్టర్ వి.చక్రపాణి మాట్లాడుతూ ఇదొక అద్భుతమైన కార్యక్రమమని అన్నారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారుల నృత్యాలు, పాటలు ప్రదర్శించారు.



శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాల



పాఠశాల దుస్థితిని వివరిస్తున్న ఇంద్రపాల్ రెడ్డి



పాఠశాల మరుగుదొడ్ల దుస్థితి

రాజేంద్రనగర్: విద్యారంగానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా.. క్షేత్రస్థాయిలో విద్యార్థులను సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. ఉప్పర్‌పల్లి మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిన పట్టించుకునే నాథుడే కరువయ్యారు. పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి పైకప్పు పెచ్చులూడి పోతున్నాయి. అసౌకర్యాలకు మోక్షం లేకపోయినా.. సమస్యల మధ్యే పాఠశాల కొనసాగుతుంది. ఈ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు, ఒక హెడ్ మాస్టర్ పిల్లలకు చదువులు చెబుతున్నారు. 163 మంది పిల్లలు చదువును కొనసాగిస్తున్నారు. పాఠశాల 4000 గజాల స్థలం ఉన్నప్పటికీ... ప్రస్తుతం కుచించుకపోయి 2500 చేరుకుంది. తాగునీటి సౌకర్యం లేకపోవడం, మరుగుదొడ్ల సమస్య, క్రీడా ప్రాంగణం, ప్రహరీ గోడ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. శిథిలమైన ఈ భవనాల్లోనే విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నా... అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. పదేళ్ల క్రితం పాఠశాల మరమ్మతులు, ప్రహరీగోడ నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయి. కానీ స్థానిక ప్రజాప్రతినిధి పనులను అడ్డుకొని పాఠశాల అభివృద్ధికి విరోధిగా మారారని గ్రామస్తులు ఆరోపించారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు చొరవ తీసుకొని శిథిలావస్థలో ఉన్న భవనాన్ని కూల్చి నూతన భవనం నిర్మించాలని... పాఠశాల నలువైపుల ప్రహరీగోడ నిర్మించాలని విద్యార్థులు, తల్లి దండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

> **పాఠశాల ప్రహరీ నిర్మించాలి..**
>
> ఉప్పర్‌పల్లి సర్వే నంబర్ 2లో ప్రభుత్వ పాఠశాల కొరకు 4000 గజాల స్థలాన్ని 30 ఏళ్ల క్రితం అప్పటి గ్రామ పంచాయతీ తీర్మానించి పాఠశాలకు అప్పగించింది. పాఠశాల సమస్యల వలయంలో చిక్కుకొని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. 20 ఏళ్లుగా అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదు. పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో ప్రైవేటు వాహనాలకు పార్కింగ్‌గా పాఠశాల స్థలం మారింది. పాఠశాలకు కేటాయించిన స్థలం ప్రస్తుతం కుచించుకుపోయింది. పాఠశాల స్థలాన్ని సర్వే చేసి ప్రహరీ గోడను నిర్మించి పాఠశాల స్థలాన్ని కాపాడాలి. - సామ ఇంద్రపాల్ రెడ్డి

అసత్య ఆరోపణలు సరికాదు



మాట్లాడుతున్న మేయర్ మహేందర్‌గౌడ్

బండ్లగూడ: అసత్య ఆరోపణలు చేయడం పద్ధతి కాదని, సరైన ఆధారాలతో నిరూపిస్తే ఎలాంటి చర్యకైనా తాను సిద్ధమని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ అన్నారు. తనపై కావాలనే తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు చేస్తూ తనను మానసికంగా వేధిస్తున్నారని వాపోయారు. గత మూడు రోజులుగా 22వ డివిజన్ ఆదర్శనగర్ కమ్యూనిటీహాల్‌కు సంబంధించి శిలాఫలకం విషయంపై వస్తున్న అసత్య ప్రచారాలపై స్పందించారు. శనివారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కమ్యూనిటీ హాల్‌తో పాటు ఇంకా ఆరు కమ్యూనిటీహాల్స్‌కు సంబంధించిన మొత్తం పనులను కలెక్టర్ ఆదేశాలతో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టవలసిందిగా కలెక్టర్ ప్రొసిడింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. కమ్యూనిటీహాల్ మొత్తం వ్యయం రూ.40 లక్షలు కానీ పంచాయతీరాజ్ శాఖ వారికి 50 శాతం ఇవ్వడం జరిగిందన్నారు. ఎక్కడ కూడా అవినీతికి తావులేకుండా పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ విషయంలో తనపై చేస్తున్న అసత్య ప్రచారాలు ఆధారాలతో నిరూపిస్తే నేను ఏ చర్యకైనా సిద్ధమన్నారు. ఒక వేళ నిరూపించని పక్షంలో వాళ్లు కూడా పదవికి రాజీనామా చేస్తారా అని సవాల్ విసిరారు. అధికారులతో కలిసి క్లారిటి ఇప్పించడంతో పాటు పనులకు సంబంధించిన ఫైల్‌ప్రతిని నోటీస్‌బోర్డులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి.శరత్‌చంద్ర, మున్సిపల్ ఇంజనీరింగ్ ఎస్ఈ శివానంద్, డిఈ యాదయ్య, ఏఈఈ రాజకుమార్, కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోకరి సురేష్‌గౌడ్, పాపయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సవాల్‌కు నేను సిద్ధం...

తప్పుడు ఆరోపణలు ఎవరు చేయడం లేదని, నిజానిజాలు నిరూపించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రేమ్‌కుమార్‌గౌడ్ అన్నారు. నీవు విసిరిన సవాల్‌కు తాను సిద్ధంగా ఉన్నానని ఎక్కడికి ఏ టైమ్‌లో రావాలో చెబితే అన్ని ఆధారాలు తీసుకోని వస్తానన్నారు. నిజాలు నిరూపించకపోతే తమ పదవికి రాజీనామా చేస్తామని అన్నారు.

సేవలను మరింత విస్తరించాలి



నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించిన దృశ్యం

మణికొండ: వాసవి కపుల్స్ క్లబ్ చేపట్టే కార్యక్రమాలకు మంచి గుర్తింపు ఉందని, దాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నూతన కమిటీ మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని క్లబ్ అంతర్జాతీయ పూర్వ అధ్యక్షుడు గంప నాగేశ్వర్‌రావు సూచించారు. మణికొండ వాసవి కపుల్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం రాత్రి ఎఎస్ బ్యాంక్వెట్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన ఆయన మాట్లాడుతూ మనకు ఉన్నదాంట్లో కొంత లేని వారికి ఇవ్వటం మానవ లక్ష్యం అన్నారు. అలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రజల్లో గుర్తింపుతో పాటు మనకు ఎంతో ఉన్నతిని దేవుడు ప్రసాదిస్తాడన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వంగవీటి వంశీకృష్ణ, కార్యదర్శి తల్లాడ యశ్వంత్, కోశాధికారి శిరీష, కార్యవర్గసభ్యులతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కె.భాస్కర్ గుప్త, వి. విజయ్‌కుమార్, పద్మజ, జోన్ చైర్మన్ కె.నిరీష, రీజియన్ చైర్మన్ జి.నవీన్‌కుమార్, రీజియన్ కార్యదర్శి రామ్ సురేష్, జిల్లా ఇంచార్జి కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

యువతకు ఉజ్వల భవిష్యత్తు దిశగా సర్కారు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ వెంకట్

శంషాబాద్: యువతకు ఉజ్వల భవిష్యత్తు అందించే దిశగా రాష్ట్ర సర్కారు అడుగులు వేస్తోందని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అన్నారు. శుక్రవారం పట్టణానికి విచ్చేసిన ఆయనకు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఆనందన్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం ఆయన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత సర్కారు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో పాట ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా యువతను నిరాశలోకి నెట్టిందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి రేగులపాటి రితీష్, జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్, సాయిగౌడ్, ప్రణయ్, మణికంఠ, మహేష్, వర్ధన్, జాషువా, చందు, అజయ్, చందు, వర్ధన్, నిఖిల్, ఇమ్రాన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యనాయుడికి శుభాకాంక్షలు



స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు

మణికొండ: భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకు కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషన్ అవార్డును ఇవ్వటంతో ఆయనను మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ కె. నరేందర్‌రెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు సి.బీరప్ప ఆధ్వర్యంలో నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆయన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొనేందుకు మణికొండకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలకటంతో పాటు అవార్డు వచ్చినందుకు సన్మానించారు. కార్యక్రమంలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు డి.సీతారాం, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎం.రాఘవరెడ్డి, కౌన్సిలర్‌లు ఎల్.వందన నగేష్, బి.శ్వేత రవికాంత్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు జె.లక్ష్మీరాములు, పార్టీ నాయకులు అనితాదేవి, కె.నర్సయ్యచారి, బి.రవికాంత్‌రెడ్డి, ఆనంద్‌రావు, శివరాంరెడ్డి, రంగబాబు, కె.ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

దయానంద్ గౌడ్‌కు నంది అవార్డు



రాజేంద్రనగర్: చలనచిత్ర రంగంలో చిత్ర నిర్మాతగా విశేష సేవలు అందించినందుకు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గజగౌని దయానంద్ గౌడ్‌కు నంది అవార్డు-2024 లభించింది. ఈ మేరకు శనివారం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో దయానంద్ గౌడ్‌కు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు, అధ్యక్షురాలు డాక్టర్ ఎస్.సరోజమ్మ నంది అవార్డు-2024, మెమోంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తున్న నార్సింగి ట్రాఫిక్ సిఐ కృష్ణ

బండ్లగూడ: విద్యార్థులు ట్రాఫిన్ నియమ నిబంధనలను చిన్ననాటి నుంచే నేర్చుకోవాలని నార్సింగి ట్రాఫిక్ సిఐ కృష్ణ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ హైదర్షాకోట్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణ మాట్లాతూ విద్యార్థులకు మోటర్ వాహనాల చట్టం ఇతర పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించామన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. మైనర్లు వాహనాలను నడపవద్దని నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులతో పాటు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ గుర్తులను ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

అత్తాపూర్: జీవో నెంబరు 317 ద్వారా నష్టపోయిన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వి.జనార్ధన చారి విజ్ఞప్తి చేశారు. సంఘం ఆధ్వర్యంలో శివరాంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంబంధిత నాయకులు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి కేలండర్‌ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ... స్థానికేతర ఉపాధ్యాయులు గత ప్రభుత్వంలో సీఎం ఆఫీసును కేంద్రంగా చేసుకొని పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర రాజధాని చుట్టూ హెచ్ఆర్ఏ స్థానాల్లో ఉపాధ్యాయులుగా ఆయా పాఠశాలల్లో గుట్టు చప్పుడు కాకుండా చేరిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషన్ నాయక్, ఉపాధ్యాయులు కవిత, ప్రమిద, రత్నప్రభ, ఉదయలక్ష్మీ, అమృతవాణి, అనురాధ, లలిత కుమారి, శ్రీదేవి, వాణిశ్రీ, శైలజా, ఉదయశ్రీ, సంధ్య, అంజయ్య, సురేశ్, కరుణాకర్, పరమేశ్, రాజ మహేందర్ రెడ్డి, వీరేశం, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న శంషాబాద్ ఏసీపీ రాంచందర్‌రావు

శంషాబాద్: మాదర ద్రవ్యాలకు దూరంగా ఉండాలని శంషాబాద్ ఏసీపీ రాంచందర్ రావు విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మత్తుకు బానిసైన వారి జీవితాలు సర్వనాశనమవుతున్నాయన్నారు. మత్తు పదార్థాలకు బానిసైన వారు జీవితంలో సామాజిక, ఆర్థిక రంగాల్లో అధోగతితో పాటు అనేక అనారోగ్యతో తమ జీవితాలను నాశనం చేసుకోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవరెడ్డి, ఆర్‌జీఐఏ సీఐ బాలరాజు, ఎస్సై మణ్యం పాల్గొన్నారు.

పెళ్లి నిరాకరించడంతో యువకుడి ఆత్మహత్య

అత్తాపూర్: ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకునేందుకు కుటుంబ సభ్యులు నిరాకరించడంతో ఓ యువకుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం... నందిముస్లాయిగూడ ప్రాంతానికి చెందిన నాగేంద్ర బాబు (30) డెకరేషన్ వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాడు. కాగా నాగేంద్ర బాబు గత కొంతకాలంగా స్థానికంగా ఉంటున్న ఓ అమ్మాయిని ప్రేమించి పెళ్లిదాకా తీసుకొచ్చాడు. కుటుంబ సభ్యులు నిరాకరించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన శనివారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీన్ని గమనించిన కుటుంబ సభ్యులు నాగేంద్ర బాబును చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించగా... అప్పటికే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీ తెలంగాణ ఆర్గనైజింగ్ కార్యదర్శికి స్వాగతం



ఎయిర్‌పోర్టులో స్వాగతం పలుకుతున్న బీజేపీ నేతలు

శంషాబాద్: బీజేపీ తెలంగాణ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమితులైన బీజేపీ జాతీయ నాయకులు చంద్రశేఖర్ తివారి శనివారం సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు చింతల నందకిశోర్‌గుప్తా ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలో అత్యధిక ఎంపీ స్థానాలను కైవసం చేసుకునేందుకు పార్టీ శ్రేణులు శ్రమించాలని ఆయన సూచించారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, అంజన్‌కుమార్‌గౌడ్, పాపయ్యగౌడ్, నరేందర్ రెడ్డి, రాఘవరెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

ఉరేసుకొని మహిళ ..

మైలార్‌దేవ్‌పల్లి: ఉరి వేసుకొని గుర్తు తెలియని మహిళ (32)మృతి చెందిన సంఘటన శివరాంపల్లి రైల్వే స్టేషన్‌లో చోటుచేసుకుంది. రైల్వే పోలీస్ స్టేషన్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం..శనివారం ఉదయం గుర్తు తెలియని మహిళ శివరాంపల్లి రైల్వే స్టేషన్ ఆవరణలో పుట్వే బ్రిడ్జి చువ్వలకు చున్నితో ఉరివేసుకొని హాత్మహత్య చేసుకుంది. మహిళ వివరాలు తెలియలేదన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మణికొండ: గుంటూరు జిల్లా పట్టిలవాని పాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల 1972-1974 సంవత్సరాల ఇంటర్మీడియట్ బ్యాచ్ స్వర్ణోత్సవ సకుటుంబ ఆత్మీయ సమ్మేళనం శనివారం మణికొండ పంచవటి కాలనీలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాంధవ్యాలకు, స్నేహసంబంధాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. పాతకాలం నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఇలా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులకు విద్యనందించిన గురువులు కె.సాంబశివరావు, కె.విష్ణుప్రసాద్, ఎ.వెంకటరమణ, డి.కృష్ణంరాజు, వి.సుబ్బయ్యలను ఆయన సత్కరించారు.

అనారోగ్యంతో కాలనీ సంఘాల నాయకుడి మృతి



మృతి చెందిన వెంకటేశ్వరరావు

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలోని మారుతినగర్ కాలనీ సంక్షేమ సంఘం సంయుక్త కార్యదర్శి, ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారు. అందులో భాగంగా శనివారం ఉదయం ఆయన మరణించారు. ఆయనకు పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు అంతిమ నివాళులు అర్పించారు.